క్లుప్తంగా

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్చోడ: నాలుగు రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న మంచినీటి సహాయకుల తమ శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మంచి నీటి సహాయకుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. నీటి సరఫరా, ఇతర సమస్యలపై నాలుగు రోజుల పాటు శిక్షణ తీసుకున్న సహాయకుల ద్వారా గ్రామాల్లో మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు ఉండకూడదన్నారు. నల్ల రిపేర్లు, లీకేజీలను పరిష్కరించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా ర్యాలీ

ఆదిలాబాద్: పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్) ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన పరిసరాలతోనే వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కెడెట్స్, పోస్టల్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విగ్రహావిష్కరణ

బోథ్: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరుగు భోజన్న, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్‌లు తెలిపారు. కార్యక్రమానికి మండల ప్రజలు హాజరుకావాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

ఇంద్రవెల్లి: పీఆర్టీయూ కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల-1లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆడే ప్రేమ్‌దాస్, మండల అధ్యక్షుడిగా పవార్ అంబాజీ, ప్రధాన కార్యదర్శిగా గేడం నాందేవ్, ఉపాధ్యక్షుడిగా మంజుల, కార్యదర్శులుగా కె.మారుతి, అరుణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులను సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల్లో నిర్వహించే బ్రహ్మోత్సవాల నిర్వాహణకు గ్రామస్తులు విరాళాలు సేకరించారు. రథం కోసం ఆలయ కమిటీ అధ్యక్షుడు రూ. 50 వేలు విరాళంగా అందించగా, గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు పెండోట లక్ష్మినర్సయ్య బ్రహ్మోత్సవాల నిర్వాహణకు రూ.20 వేలు అందించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పొచ్చర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఎడ్యుకేషన్, ప్రాజెక్ట్ విద్య వాహిని ఆధ్వర్యం గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ ఇన్‌చార్జీ హరీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

తాంసి: పిప్పల్‌కోటి రిజర్వాయర్ నిర్మాణంలో సాగు భూములను కోల్పోతున్న రైతులకు త్వరగా పరిహారం అందించాలని రాష్ట్ర మంత్రిని భీంపూర్ మండల నాయకులు కోరారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదదాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. అనంతరం మంత్రిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దాసరి రమేశ్, శ్రీనివాస్, మల్లేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్‌లో భారీ వర్షం

బజార్‌హత్నూర్: మండలంలోని కొత్తగూడ, అందుగూడ, బజార్‌హత్నూర్, దేగామ, టెంబి, మంజరంతండా, ధరంపురి, గోకొండ, చింతలసాంగ్వీ, భూతాయి ప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో లోలెవల్ వంతెనలపై నుంచి వరద నీరు పొంగి పొర్లడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు.

జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు

నార్నూర్: గ్రామపంచాయతీ కార్మికులకు గురువారం ఎంపీవో స్వప్నశీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా ఆసుపత్రిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు. అనంతరం పీహెచ్‌సీ డాక్టర్ రాంబాబు పారిశుద్య కార్మికులకు వైద్య చేసి మందులు పంపిణీ చేశారు.

చాకలి ఐలమ్మకు నివాళి

వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం వివిధ సంఘాల నాయకులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఎదుట గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని నివాళులర్పించారు.

- సాక్షి, నెట్‌వర్క్



బోథ్: ఐలమ్మ జయంతిలో పాల్గొన్న రజక సంఘం సభ్యులు


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రేమేందర్


ఆదిలాబాద్‌టౌన్: నివాళులర్పిస్తున్న శ్రీధర్ చౌహాన్, సిబ్బంది


ఎదులాపురం: నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు


నేరడిగొండ: తేజాపూర్‌లో..


ఇచ్చోడ: నివాళులర్పిస్తున్న నాయకులు


తాంసి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


బజార్‌హత్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

తాగునీరు కలుషితం కాకుండా చూడాలి

ఆదిలాబాద్‌రూరల్: మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా అందజేస్తున్న తాగునీరు కలుషితం కాకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీవో సమావేశంలో నిర్వహించిన మంచినీటి సహాయకుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. నాలుగు రోజుల పాటు అందజేసిన శిక్షణను మల్టీపర్పస్ వార్కర్‌లు సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్సీ సురేక్, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

తలమడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు గురువారం పలు అంశాలపై రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత సుందిళ్ల రమేశ్ అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షలపై ఉన్న అపోహలను నివృత్తి చేశారు. పాఠశాలలో ఎలా ఉండాలి, ఎలా చదవాలి, క్రమశిక్షణ ఎలా నేర్చుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, మురళీధర్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సుందిళ్ల రమేశ్

సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ రూరల్ మండలం అర్లి (బి) పరిధిలోని నిషాన్‌ఘాట్‌లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు ఇంటిపట్టాలను అందించాలనే డిమాండ్‌తో గురువారం సీపీఐ నాయకులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. నిరుపేదలతో కలిసి అక్కడి ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇంటి పట్టాలను తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం వారి వద్దకు వచ్చిన అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళిని రెడ్డి, అరుణ్ కుమార్, కుంటాల రాములు, షేక్ పాషా, రమేశ్, అమీనా బేగం, కృష్ణవేణి, సంగీత పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బాధ్యతలు స్వీకరించిన ఎంఈవోలు

బేల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం విద్యాశాఖ మండల నోడల్ అధికారి కోల నర్సిములు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది, అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ అతుల్, సీఆర్పీలు వెంకన్న, విజయ్, రేణుక పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ విద్యాధికారిగా రాపల్లి ఆశన్న గురువారం బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు శ్రీనివాస్, ప్రకాశ్, ధరంసింగ్, అర్జున్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల విద్యాశాఖ అధికారిగా పిప్రి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌గుప్త గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించి తాంసి మండలానికి బదిలీపై వెళ్లిన ఎంఈవో శ్రీకాంత్ కిషన్‌గుప్తను కలిసి బాధ్యతలు అప్పజెప్పారు.

సిరికొండ: మండల విద్యాధికారి పి.సునీల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల్లో బాధ్యతలు స్వీకరించి, మాట్లాడారు. విద్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, సంతోష్, సత్యనారాయణ, హిమబిందు, ప్రతిమ, మాధవి, రజిత, సీతారాం పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి ఎంఈవోగా నారాయణ ఇటీవల పదవి విరమణ పొందగా.. ముత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మానుకుమార్ గురువారం ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పవార్ అంబాజీ, మెస్రం రవీందర్, కరాడే మారుతి, కోవ సురేశ్‌కుమార్, కిషన్, లక్షణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు

కైలాస్‌నగర్: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కేక్‌ను పరస్పరం తినిపించుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేశ్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్తగా, దేశ ప్రధానిగా విశేష సేవలందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని కొందరు రాజకీయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గిమ్మ సంతోష్‌రావు, సుధాకర్‌గౌడ్, బండి దేవిదాస్‌చారి, ఖయ్యూం, పోరెడ్డి కిషన్, పోతారెడ్డి, బాస సంతోష్, అశోక్ పాల్గొన్నారు.

'గిరిజనుల అభివృద్ధిని విస్మరించారు'

ఆదిలాబాద్‌రూరల్: గిరిజన గ్రామాల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంకా రాఘవులు విమర్శించారు. గురువారం మండలంలోని రాములుగూడలో సీపీఎం గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. బీజేపీ ప్రభుత్వం అటవీ ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజేప్పేందుకు నూతన అటవీ చట్టం తెచ్చిందన్నారు. విద్యా, వైద్యం, తాగునీరు, రోడ్డు సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు పూసం సచిన్, స్వామి, కిష్టు, సురేశ్, శ్రీను, సుశీల పాల్గొన్నారు.

అలరించిన ఫ్రెషర్స్ డే

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థుల కేరింతలు, చప్పట్లు, నృత్యాలతో కళాశాల మార్మోగింది. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జానపద, సినీ గీతాలపై చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జగ్‌రాం అంతర్వేది, లెక్చరర్లు సంతోష్ కుమార్, చక్రవర్తి, రమాకాంత్, శ్రావణి, మంజుల, రవికిరణ్, అష్రఫ్ అలీ, జ్ఞానేశ్వర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆదిలాబాద్‌టౌన్: ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డీఎంఈను కోరారు. గురువారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లు ఎదుర్కొంటున్న సమస్యలను డీఎంఈ దృష్టికి తీసుకెళ్లారు.

అభివృద్ధి పథంలో నడిపించాలి

తలమడుగు: సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలతో పాటు కొత్తగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కుచులపూర్, తలమడుగు, సుంకిడి, ఉండం, ఉమ్రీ, బరంపూర్ గ్రామాలలో రైతులకు అందుబాటులో ఎరువులు, శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో బరంపూర్‌లో పెట్రోల్ బాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం, సీఈవో శ్రీనివాస్, సిబ్బంది సాగర్, శ్రీనివాస్, భీంరావు, పద్మాకర్‌రెడ్డి, ప్రతాప్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఈవో శ్రీనివాస్

ప్రజలకు అవగాహన కల్పించాలి

నేరడిగొండ: గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎండీ సద్దాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పిల్లలకు టీకా కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత వైద్య సిబ్బందేనన్నారు. వ్యాధుల బారిన పడకుండా వారికి సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో హెచ్‌ఈవో పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, వైద్య సిబ్బంది స్వర్ణలత, వైష్ణవి, వాణి, మౌనిక, నిఖత్, భీంరాజ్, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ ఎండీ సద్దాం

ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించండి

బోథ్: తమ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని మండలంలోని టివిటి గ్రామస్తులు గురువారం అదిలాబాద్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షి షాకు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్‌తో కలిసి గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటుపై చర్చించారు. ప్రస్తుతం తమ గ్రామం పార్డి(బి) గ్రామ పంచాయతీ పరిధిలో ఉందని, గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే దాదాపు 15 కిలో మీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందని కలెక్టర్‌తో పేర్కొన్నారు. కార్యక్రమంలో టివిటి గ్రామస్తులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కార్యవర్గం ఎన్నిక

బోథ్: మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా అశోక్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మిథున్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, కోశాధికారిగా జితేందర్, సహాయకులుగా శ్రీకాంత్, సి. శ్రీకాంత్, ఏ.శ్రీకాంత్, సలహాదారులుగా పి. అంజయ్యలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎంపీడీవో జీవన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

నార్నూర్: ఎస్టీయూ (స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) మండల అధ్యక్షుడిగా చౌహాన్ శ్రీనివాస్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణంలో మాట్లాడారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నార్నూర్ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన అనిత, గాదిగూడ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన మనోహర్‌ను శాలువాతో సత్కరించారు.

నేడు కేజీబీవీ ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. 1:1 జాబితాను ప్రకటించారు. మొత్తం 26 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు జిల్లా విద్య శాఖాధికారి ప్రణిత, సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీలు తెలిపారు.

నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ కోఆర్డినేటర్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రథమ్ హెల్త్‌కేర్ శిక్షణ కేంద్రంలో రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు అక్టోబర్ 5వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని, వివరాల 90002 03952 సంప్రదించాలని కోరారు.

108 వాహనం తనిఖీ

సిరికొండ: మండలంలోని 108 వాహనాన్ని గురువారం క్వాలిటీ చెకింగ్ అధికారి కిశోర్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్‌లు తనిఖీ చేశారు. వాహనంలో రికార్డులు, పరికరాలు, మందులు పరిశీలించారు. సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. వాహన కండిషన్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఎంఈ రాజశేఖర్, ఈఎంటీ కాశీనాథ్, పైలెట్ గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బోథ్: మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి వాజీద్ అలీ గురువారం తనిఖీ చేశారు. ఈవంటగదులు, స్టోర్ రూం, సరుకులను పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, చరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల గడువు పెంపు

కైలాస్‌నగర్: జిల్లాలోని జర్నలిస్టులకు సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితిని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడగించింది. ఈ మేరకు ఆ శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హన్‌మంత్‌రావు గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. ఈనెల 30వ తేదీతో కార్డుల కాల పరిమితి ముగియనుండగా అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ వరకు పొడగిస్తున్నట్లు ఉత్వర్వుల్లో పేర్కొన్నారు.

పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

తాంసి: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో జీపీ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు గురువారం వైద్యపరీక్షలు చేశారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యాధికారి శ్రావ్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్‌తో పాటు రక్తపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్మికులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లింగయ్య, వైద్య సిబ్బంది దీప, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఇచ్చోడ: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటి పరిసరా ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెంది జ్వరాల భారీన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్‌కుమార్, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, వైద్యసిబ్బంది